# పదవ తరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం

## సాంఘిక శాస్త్రం పేపరు – I & II

## మాదిరి ప్రశ్నాపత్రం (తెలుగు మాధ్యమం)

**సమయం: 3:55 Hrs** | **గరిష్ఠ మార్కులు : 100**

## నిబంధనలు:

i) సమాధానాలు రాయడానికి 3.00 గంటలు. అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15 నిముషాలు సమయం కేటాయించబడింది.
ii) ప్రశ్నాపత్రంలో నాలుగు సెక్షన్ లు ఉన్నాయి.
iii) సెక్షన్ IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

## సెక్షన్ – I

**Note:** i) ఈ సెక్షన్ నందు ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువ సార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణింప అడుతుంది.
ii) అన్ని ప్రశ్నలకూ సమాధానం వ్రాయండి.
iii) ప్రతి ప్రశ్నకూ 1 మార్కు. 12×1= 12


**1. UNDP ని విస్తరింపుము.**

**2. సరికాని జతను గుర్తించుము.**
1. ఖాసీ కొండలు - మేఘాలయ
2. మిష్మి కొండలు – నాగాలాండ్
3. చచార్ కొండలు – అస్సాం


**3.దిగువ భారతదేశ నగరాలను పశ్చిమం నుండి తూర్పుకు అమర్చుము.**
గాంధీనగర్, జైపూర్, కోల్ కతా, భోపాల్, రాయ్ పూర్

**4. భారతదేశంలో విమానాశ్రయ నగరానికి ఒక ఉదాహరణ ఇమ్ము.**

**5. క్రింది పై గ్రాఫు నందు ఇవ్వబడిన జాతీయ ఆదాయంలో వివిధ రంగాల వాటా సమాచారాన్ని ఒక బార్ గ్రాఫ్ నందు చూపుము.**




**6. క్రింది ఇవ్వబడిన బార్ గ్రాఫ్ ను పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**




**ప్రశ్న: గ్రామీణ భారతదేశంలో దిగువ మధ్యతరగతి ప్రజల కాలరీల వినియోగం ఎంత?**

**7. బోల్షివిక్కుల నాయకుడెవరు?**

**8. సన్ యట్ సెన్ ప్రవచించిన మూడు సిద్ధాంతాలలో ఉన్న ఖాళీని పూరించుము.?**

సన్, మిన్, ------

**9. తెభాగ ఉద్యమానికి సంబంధించి క్రింది వానిలో సరికాని వాక్యమేది?**

ఎ) ఇది మతపరమైన ఉద్యమం.


బి) ఇది బెంగాల్ నందు జరిగింది.

సి) ఇది రైతాంగ ఉద్యమం.

**10. ముసాయిదా రాజ్యాంగం ఏ చట్టానికి నకలు అని డి.ఎస్. సేథ్ విమర్శించారు?**

**11. క్రింది గ్రాపును పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానము వ్రాయుము.**

రేఖాచిత్రం 2 : భారతదేశం, పాకిస్తాన్‌ల సైనిక ఖర్చు




**ప్రశ్న: జిడిపిలో అత్యధికంగా సైనిక ఖర్చు చేసిన దేశమేది?**

**12. సారే జహాసే అచ్ఛా గీత రచయిత ఎవరు?.**

## సెక్షన్ – II

**Note: i) అన్ని ప్రశ్నలకూ సమాధానాలు వ్రాయండి.**


**ii) ప్రతి ప్రశ్నకూ 2 మార్కులు** **8X2=16**

**13. విమానాశ్రయ నగరం అనగానేమి? ఉదాహరణ ఇమ్ము.**

**14. రాంపురంలోని వ్యవసాయేతర కార్యకలాపాలను వ్రాయుము?**

**15. మానవాభివృద్ధి సూచికలో భారతదేశం తన స్థానాన్ని మెరుగుపరుచుకోవడానికి తగిన సూచనలు చేయుము?**

**16. ఇచ్చిన మ్యాప్ ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.**




**ప్రశ్న: నైరుతీ రుతుపవనాలు మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తాయి?**

**ప్రశ్న: ఏ నెలలో ఆంధ్ర ప్రదేశ్ లో నైరుతీ రుతుపవనాలు ప్రవేశిస్తాయి?**

17. ఆర్థిక మాంద్య ప్రభావాలను వ్రాయండి.

18. కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు ఏ మౌళిక సూత్రాలపై దేశ మనుగడ ఆధారపడి ఉందని వ్యాఖ్యానించింది?

19. "ప్రజా స్వామ్య ప్రభుత్వాలే ప్రజల ఆకాంక్షలకు పూర్తి న్యాయం చేకూరుస్తాయి." సమకాలీన సామాజిక ఉద్యమాల నేపథ్యంలో ఈ అంశంపై వ్యాఖ్యానించుము

20. ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిరోధానికి సమాచార హక్కు చట్టం పనితీరును నీవు ఏవిధంగా ప్రశంసించగలవు.

## సెక్షన్ – III

**Note:** i) అన్ని ప్రశ్నలకూ సమాధానములు ఇవ్వండి.

ii) ప్రతి ప్రశ్నకూ నాలుగు మార్కులు. **8X4=32**

21. భూగోళం వేడెక్కడాన్ని నిరోధించుటకు కొన్ని చర్యలను సూచించుము.

22. కాలానుగుణ వలస అనగానేమి? ఉదాహరణ ఇమ్ము.

23. ఖనిజాలు ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వలన భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. ఈ వ్యాఖ్యతో నీవు ఏకీభవిస్తావా?

24. పట్టికలో ఇవ్వబడిన సమాచారాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

*పట్టిక 1 : భారతదేశంలో పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు, 2009-2010 (%)*

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

ఎ) ఏ రంగం అత్యధిక పట్టణ ప్రజలకు ఉపాధిని కల్పిస్తున్నది?

బి) వ్యవసాయ రంగంలో ఉపాధి పొందుతున్న స్త్రీల శాతం?


సి) మొత్తం కార్మికులలో ఏ రంగంలో తక్కువ మంది ఉపాధిని పొందుతున్నారు?

డి) వ్యవసాయ రంగంపై ఇప్పటికీ అత్యధిక మంది ప్రజలు ఉపాధి పొందడానికి కారణమేమి?

25. చైనాలో మావో అమలు పరిచిన భూ సంస్కరణలను ప్రశంసించుము?

26. నాజీల చేతిలో యూదులు ఏ విధమైన వేధింపులకు గురయ్యారు? ప్రతీ దేశంలోనూ కొంత మంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూడబడుతున్నారా? నీ ప్రతిస్పందనను వ్రాయుము.

27. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.




పటం 1 : రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సామ్రాజ్యం

ఎ) పై పటం ఏ సమాచారాన్ని తెలుపుతుంది?

బి) జర్మనీతో ఆక్రమించబడిన ఏవైనా రెండు దేశాల పేర్లను వ్రాయండి.

28. "భారతదేశ ప్రజలమైన మేము..." అన్న పదాలతో భారతదేశ రాజ్యాంగం మొదలవుతుంది. భారతదేశ ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకోవడం సమర్ధనీయమేనా?

## సెక్షన్ – IV

**Note: i) అన్ని ప్రశ్నలకూ సమాధానములు వ్రాయండి.** **5X8=40**

**ii) ప్రతి ప్రశ్నకూ 8 మార్కులు.**

**29.** హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి.

(లేదా)

ప్రజా పంపిణీ వ్యవస్థ ఏ విధంగా ప్రజలకు మెరుగైన ఆహార భద్రతను అందిస్తోంది?

**30.** “ఆడవాళ్ళు ఇంటి బయట పనిచేయడానికీ, లింగ వివక్షకూ మధ్య గల సంబంధం ఏమిటి? వ్యాఖ్యానించుము.

(లేదా)

“ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు. ఈ వాఖ్యను వివరించండి.

**31.** అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా వెనక్కి తీసుకుపోయింది?

(లేదా)

ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఎలా ప్రభావితం చేసాయి..

**32.** దిగువ కాల పట్టికను చదివి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

| | |
|---|---|
| అత్యవసర పరిస్థితి ముగింపు, మొరార్జీ దేశాయి, చరణ్ సింగ్‌ల కింద జనతాపార్టీ ప్రభుత్వాల ఏర్పాటు | 1977 |
| ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు | 1980 |
| టిడిపి ఏర్పాటు | 1982 |
| ఆపరేషన్ ‘బ్లూస్టార్’, ఇందిరాగాంధీ హత్య | 1984 |
| పంజాబ్‌పై హెచ్ ఎస్ లాంగోవాల్‌తోనూ, అస్సాంపై ఎఎఎస్‌యుతోనూ రాజీవ్‌గాంధీ ఒప్పందాలు | 1985 |
| మిజో నేషనల్ ఫ్రంట్‌తో ఒప్పందం | 1986 |
| శ్రీలంకతో ఒప్పందం | 1987 |
| విపి సింగ్, చంద్రశేఖర్‌లతో జనతాదళ్ ప్రభుత్వాల ఏర్పాటు | 1989 |
| మండల కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం | 1989 |
| రామజన్మభూమి రథయాత్ర | 1990 |
| రాజీవ్‌గాంధీ హత్య, పివి నరసింహారావు ప్రధానమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం | 1991 |
| ఆర్థిక సరళీకరణ విధానాలు | 1990 |
| బాబ్రి మస్జిద్ కూల్చివేత | 1992 |
| దేవెగౌడ, ఐకె గుజ్రాల్‌లు ప్రధానమంత్రులుగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం | 1996 |
| ఎబి వాజ్‌పేయి నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం | 1998 |

ఎ. భారతదేశంలో ఆర్థిక సరళీకరణ విధానలను ప్రారంభినది ఎవరు?

బి.నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ప్రధానిగా పనిచేసినది ఎవరు?

సి. ఇందిరాగాంధీ హత్య చేయబడిన సంవత్సరం ఏది?

డి. అత్యవసర పరిస్థితి తరువాత ఏర్పడిన ప్రభుత్వం ఏది?

(లేదా)

**క్రింది సమాచారాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

**ఎ. ఏ దేశం వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటించబడింది?**
**2. 1945, జనవరి 27న జరిగిన చారిత్రక సంఘటన ఏది?**
**3. అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో ఎప్పుడు చేరాయి?**
**4. జర్మనీ ఏదేశంపై దాడి చేయడంతో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది?**

**33. ఎ మరియూ బి గ్రూపులో ఇవ్వబడిన అంశాలను తప్పనిసరిగా గుర్తించాలి.**

**ఎ) మీకు ఇవ్వబడిన భారతదేశ అవుట్ లైన్ పటమునందు క్రింది పేర్కొన్న వాటిని గుర్తించండి.**

1. గోదావరి నది 2. డెహ్రాడూన్ 3. లక్షదీవులు 4. K2 శిఖరం

లేదా

5. వింధ్య పర్వతాలు 6. కోల్ కతా 7. కెనరా తీరం 8. 82½° తూర్పు రేఖాంశం

**బి) మీకు ఇవ్వబడిన ప్రపంచ అవుట్ లైన్ పటంలో క్రింది ప్రదేశాలను గుర్తించుము.**

1. ఎర్ర సముద్రం 2. వియత్నాం 3. క్యూబా 4. లిబియా

లేదా

1. భారతదేశం 2. పోలండ్ 3. అంగోలా 4. న్యూయార్క్

**Prepared by: KSV KRISHNA REDDY, GAZETTED HEADMASTER, ZPP HIGH SCHOOL, ETHAKOTA, RAVULAPALEM MANDAL, EAST GODAVARI. 9492146689**
kris689@gmail.com www.bestsocialteacher.com